



# Voice of Jagadguru

advaitam paramanandam

an e-magazine on advaita




## Sri Vajrotsava Bharathi Special Edition 3




# Vajrotsava Bharathi

## SPECIAL SOUVENIR 3

**Our humble pranams at the lotus feet of Jagadguru Śankaracārya Mahāsannidhānam His Holiness Śri Śri Śri Bhārati Tīrtha Mahāswāmi-ji. We submit our efforts at the lotus feet of Jagadguru Śankaracārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Srī Bhāratī Tīrtha Mahāswāmiji and Jagadguru Śankaracārya His Holiness Sannidhānam Śrī Śrī Śrī Vidhuśekhara Bhāratī Mahāswāmiji.**

We submit our efforts at the Lotus feet of Jagadguru Śankarācārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Srī Bhāratī Tīrtha Mahāswāmiji and Jagadguru Śankarācārya His Holiness Sannidhānam Śrī Śrī Śrī Vidhuśekhara Bhāratī Mahāswāmiji

## అనుగ్రహ భాషణం 17  బోధించే ముందు ఆచరించు





మనిషి చాలా విషయాలు నేర్చుకోవాలి. పుస్తకాలను అధ్యయనం చేయడం ద్వారా లేదా పెద్దల మాట వినడం ద్వారా మనం మంచి విషయాలు నేర్చుకోవాలి. అయితే కొందరు తమ అభ్యాసాన్ని ప్రదర్శించడానికి మాత్రమే ఆసక్తిగా ఉంటారు.

వారు నేర్చుకున్న దానిని ఇతరులకు ప్రదర్శించాలనుకుంటారు. వారు మొదట తాము తెలుసుకున్న జ్ఞానాన్ని ఆచరణలో పెట్టి, తరువాత ఇతరులకు బోధిస్తే, అది మంచి ప్రభావాన్ని చూపుతుంది. లేకపోతే, అది ప్రదర్శనకు మాత్రమే ఉపయోగపడుతుంది.

ఉదాహరణకు, రామాయణం తీసుకోండి. శ్రీ రాముడు మొదట తన ధర్మానికి కట్టుబడి ఉన్నాడు, తరువాత మాత్రమే ఇతరులకు బోధించేవాడు. అందుకే అతన్ని ఆదర్శవంతుడిగా,  మర్యాదాపురుషోత్తమునిగా గౌరవిస్తారు. మనం కూడా అదేవిధంగా ప్రవర్తించాలి.  జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యులు కూడా మొదట అద్వైతమును తన సొంత అభ్యాసంలోకి తీసుకొనివచ్చి, తాను స్వయంగా ఆచరించి, అప్పుడే తన శిష్యులకు వారి వారి సామర్థ్యములకు తగినట్లుగా  బోధించేవాడు. ఇది తరువాత సంవత్సరాల్లో వారు సిద్ధి పొందటానికి కూడా వారికి సహాయపడింది. అందువల్ల ఎవరైతే ధర్మ సూత్రములను, ఉపదేశములను, నీతి నియమములను, సూక్తులను  ఇతరులకు బోధించాలి అని అనుకుంటారో, వాటిల్ని  స్వయముగా ముందు ఆచరించిన అనుభవం వారికి తప్పకుండా ఉండాలి.

**జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ  భారతీతీర్థ మహాస్వామి**
**శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.**

## అనుగ్రహ భాషణం 18 మహాత్ముల సాంగత్యం, ఉన్నతులను చేస్తుంది.




కొంతమంది ఓ జఠిలమైన సమస్యతో, న్యూనతా భావం తో తమకు ఎటువంటి అర్హత, ప్రతిభ లేదని, తమకు సమాజంలో ఎటువంటి హోదా, గుర్తింపు లేదని బాధపడుతూ వుంటారు.

అలాంటి వ్యక్తులు మహాత్ముల యొక్క ఆశీర్వాదం తప్పక పొందాలి. మహాత్ములతో సంసర్గము వలన అనేక ప్రయోజనాలు లభిస్తాయి. మొదట వారు ఆ వ్యక్తికి తప్పు మార్గములో నడవకుండా, సరైన మార్గాన్ని చూపిస్తారు మరియు అతనిలో భక్తి స్ఫూర్తిని, భావాన్ని పెంచుతారు. అన్నింటికంటే ఆ వ్యక్తి లో అభద్రతా భావమును పోగొట్టి, సమాజంలో అతనికి గౌరవ మర్యాదలు ఇనుమడించేలా వారు చూస్తారు.

అర్హత, ప్రతిభ లేకపోయినా, మహాత్ములతో తమ సాంగత్యం, గల ఎంతోమందిని మనం చూడలేదా?

సాధారణమైన నూలు దారము యొక్క ఉదాహరణను తీసుకోండి. ఎవ్వరూ దానిని పెద్దగా పట్టించుకోరు, గౌరవం ఇవ్వరు. కానీ ఆ దారముతో పుష్పాలను కుట్టి, అల్లి దండగా చేసినప్పుడు మాత్రం దానిని దేవునికి అర్పిస్తారు. ప్రజలు తమ తలపై ఉంచుకుంటారు, మెడలో ధరిస్తారు. పువ్వులతో అనుబంధించబడటం ద్వారా అంతకుముందు లేని గౌరవ ప్రతిష్టలు సామాన్యమైన దారమునకు దక్కినది. అదేవిధంగా, గొప్ప వ్యక్తులతో సహవాసం చేయడం ద్వారా ప్రజలు సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపవచ్చు. అందువల్ల అందరూ మహాత్ముల యొక్క సాంగత్యాన్ని కోరుకోవాలి. గుణవంతుల కలయిక చేత అల్పులు కూడా గౌరవం పొందుతారు.


గుణవజ్జన సంసర్గాత్ యాతి నీచోzపి గౌరవమ్| పుష్పమాలానుషంగేణ సూత్రం శిరసి ధార్యతే ||

జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి

**శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.**

Our mail ID : info@voiceofjagadguru.com

# అనుగ్రహ భాషణం 19 - మన సమస్యలకు గురువుల మార్గదర్శకత్వం



జీవితంలో మనకు హెచ్చు తగ్గులు ఉంటాయి. కాబట్టి మన జీవితంలో ఏమైనా జరిగితే మనం బాధపడకూడదు, దానితో బాటు మనం నడవకూడదు. జీవితం నుండి మనకు లభించే పాఠం ఇదే. మనకు దుఃఖం వచ్చినప్పుడు లేదా మన జీవితంలో చాలా కఠినమైన సమయం వచ్చినప్పుడు, ఆ కాలంలో మనం గురువుల నుండి మార్గదర్శకత్వం పొందాలి. మన స్నేహితులు మరియు శ్రేయోభిలాషుల మాటలు వినడం మనకు మంచిదే, కాని కొన్నిసార్లు వారు ఇచ్చిన సలహాల ఫలితం చాలా పెద్ద సమస్యకు దారి తీస్తుంది. ఇటువంటి విపత్కర పరిస్థితులను నివారించడానికి, ఎదుర్కోవటానికి, ఒకరి నుంచి స్పష్టమైన మార్గదర్శకత్వం పొందటానికి మనం సద్గురువులను, పూజ్య గురువులను సంప్రదించాలి. కొన్నిసార్లు గురువులు ఇచ్చిన ఉపదేశము ప్రారంభంలో మనము జీర్ణించుకోవడానికి కూడా చాలా కష్టమవుతుంది, కాని గురువుల మాటల ప్రకారం మనం అనుసరించినప్పుడు తుది ఫలితం అద్భుతంగా ఉంటుంది. సమస్యను పరిష్కరించడానికి కావలసిన బుద్ధి వైపు అది మనలను నడిపిస్తుంది. తద్వారా సరైన పరిష్కారం లభిస్తుంది మరియు మనకు ఆనందం లభిస్తుంది. ఈ ఆనందాన్ని, సంతోషాన్ని 'సాత్విక ఆనందం' అని పిలుస్తారు.

మన సామర్థ్యాన్ని మెరుగుపరుచుకొని, వృత్తి ధర్మంతో జీవితంలో ముందుకు సాగాలి మనం. ఒక్కోసారి మనం సరైన మార్గంలో వెళ్తున్నామా లేదా అని మనలోనే మనకు సందేహం వస్తుంది. అటువంటి పరిస్థితిలో మనం, మొదట్లో ఆకర్షణీయంగా, ఆనందంగా, సుఖంగా ఉండే ఆ దారులను ఎన్నుకోకూడదు, ఆ మార్గాన్ని ఎంచుకోకూడదు, ఎందుకంటే దానివలన చిట్టచివరకు దుఃఖం మాత్రమే మిగులుతుంది. కొంచెం కష్టమైనా, అంతిమ ఆనందాన్ని ఏదైతే ఇస్తుందో ఆ మార్గాన్ని మాత్రమే మనం ఎంచుకోవాలి.

పూజ్య గురు దేవుళ్ళ మాటలను తూచ తప్పకుండా పాటిస్తే మన జీవితంలో శాశ్వత ఆనందాన్ని పొందవచ్చును. ఇదే మన జీవితానికి విజయ రహస్యం. సద్గురువు చూపిన మార్గాన్ని, వారు చెప్పిన మాటలను అనుసరిస్తే మనకు శ్రేయస్సు వస్తుంది. సర్వదా గురువే శరణ్యం.

**......పూజ్యశ్రీ జగద్గురువు శంకరాచార్య శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి...**

Our mail ID : info@voiceofjagadguru.com

## అనుగ్రహ భాషణం – 20 సాధకులకు ఏకాంతం అనువైనది.

ఆధ్యాత్మిక మార్గములో (స్వీయ జ్ఞానం యొక్క మార్గం) పయనించే సాధకునికి ప్రజల నుండి దూరంగా వుండటం చాలా అవసరం.

భగవాన్ శ్రీ కృష్ణుడు కూడా దీనినే గీతలో బోధించినాడు विविक्तसेवी {viviktasēvī} (ఏకాంతం కోరుతూ). భగవత్పాద శంకరాచార్యులు కూడా దీని గురించే మాట్లాడుతూ एकान्ते सुखमास्यताम् {ēkāntē sukhamāsyatām} 'ఏకాంతే సుఖమాస్యతామ్'. "ఏకాంతం లోని సుఖాన్ని ఆస్వాదించండి" అని అన్నారు.

ఏకాంతంపై ఎందుకు అంతటి ఒత్తిడి? ఎందుకంటే, ప్రజలతో కలిసిపోయేటప్పుడు మనస్సు లౌకిక (ప్రాపంచిక) విషయాలలో దూసుకుపోయే అవకాశం ఉంది. ఇది జరిగినప్పుడు, మనస్సును ఆధ్యాత్మిక మార్గంలోకి తీసుకురావడం చాలా కష్టం. భగవత్పాదుల వారు మనస్సును కోతితో పోల్చినారు. మనము దానికి సరిగ్గా శిక్షణ ఇస్తే, అది మన మాటలకు శ్రద్ధ చూపుతుంది, వింటుంది. కానీ మనము దానిని వదిలేస్తే, దానిపై నియంత్రణను తిరిగి పొందడం చాలా కష్టం అవుతుంది.

ఒకవేళ పూర్తిగా ఏకాంతం సాధ్యం కాకపోతే, మనం గొప్ప వ్యక్తులతో సహవాసం చేయాలి. ఎందుకంటే, వారు ఎల్లప్పుడూ మనల్ని సరైన మార్గంలో నడిపిస్తారు కాబట్టి. మనం వారితో ఉన్నప్పుడు మనకు ఎటువంటి హాని జరగదు. వాస్తవానికి, వారి సాంగత్యం మన ఆత్మ జ్ఞానం యొక్క సాధనకు తోడ్పడుతుంది. గొప్ప వ్యక్తులతో వున్న ఈ అనుబంధాన్ని భగవత్పాదుల వారు ఏమని సూచించినారంటే మహాపురుషసంశ్రయః - महापुरुषसंश्रयः {mahāpuruṣasanśrayaḥ} అని అన్నారు.

అందువల్ల శాస్త్రం లో ఇది చెప్పబడింది –

सङ्गः सर्वात्मना त्याज्यः स त्यक्तुं न शक्यते |

स सद्भिः सह कर्तव्यः सतां सङ्गो हि भेषजम् ||

సాధకుడు పూర్తిగా ఏకాంతంగా ఉండటం శ్రేష్ఠమైనది. బాహ్య ప్రపంచానికి దూరంగా వుండాలి. అంటే సాధకులు ఏకాంతంగా వుండాలి, అది సాధ్యం కాకపోతే, అతను గొప్ప వ్యక్తులతో, మహాత్ములతో మాత్రమే సహవాసం చేయాలి.

**.....జగద్గురు శంకరాచార్య శ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామీజీ.**
శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం,

Our mail ID : info@voiceofjagadguru.com

## అనుగ్రహ భాషణం – 21 - బేషరతుగా సహాయం అందించండి.

మనిషి ప్రకృతి నుండి నేర్చుకోవలసినది చాలా ఉన్నది. మన చుట్టూ ఉన్న మొక్కలు, చెట్లు మరియు జంతువులు మౌనంగా విలువైన పాఠాలను మనకు తెలియజేస్తున్నాయి. ఉదాహరణకు, ఆవులు, గేదెలు వంటి జంతువులు తీవ్రమైన బాధలకు గురైనప్పటికీ తిరిగి అవి కొట్టవు, దాడి చేయవు, అవి ఓపికగా భరిస్తాయి. అవి ఎవరినీ ఆహారం అడగవు. మనము ఇస్తే, అవి తింటాయి. మనము పారేసిన వ్యర్థ పదార్థములను కూడా ఆహారంగా తీసుకొని, ప్రతిగా మనకు పాలు ఇస్తాయి. దాని నుండి మనకు పెరుగు, వెన్న మరియు నెయ్యి కూడా లభిస్తాయి.

మహాభారతంలో మనము దీనిని గమనించవచ్చు, దుర్యోధనుడు యుధిష్ఠిరుడ్ని వేధించినప్పటికీ, గంధర్వులు చేత బంధించబడినప్పుడు అతన్ని రక్షించినది యుధిష్ఠిరుడు మాత్రమే. చెట్లలో కూడా ఈ విధమైన లక్షణాన్ని మనం గమనించవచ్చు. చెట్లను నరకడానికి వచ్చిన వ్యక్తికి కూడా, అవి సంకోచించకుండా నీడ, పండ్లు మరియు పువ్వులను ఇస్తాయి. అందుచేత ఒక ప్రాజ్ఞుడు తన చుట్టూ ఉన్న సహజ పరిసరాల నుండి చాలా పాఠాలు నేర్చుకుంటాడు. దీని యొక్క ప్రాముఖ్యత, నీతి ఏమిటంటే, ఎట్టి పరిస్థితుల్లోనూ మనం ఇతరులను ఇబ్బంది పెట్టకుండా, బాధపెట్టకుండా, స్వార్థం లేకుండా, ఎల్లప్పుడూ అందరికీ సహాయం అందిస్తూ వుండాలి. అందరూ అలాంటి వైఖరిని పెంపొందించుకోవాలని మేము ఆశీర్వదిస్తున్నాము.

సుజనో న యాతి వైరం పరహితనిరతో వినాశకాలేఽపి|ఛేదేఽపి చందనతరుః సురభయతి ముఖం కుఠారస్య ||

సత్పురుషుడు ఇతరుల హితాన్నే కోరుతూ, తనకు ప్రాణాంతకమైన వినాశం సంప్రాప్తమైనప్పుడు కూడా విరోధం, పగ పెంచుకోడు. గంధపు చెట్టు తనను నరికిన గొడ్డలికి కూడా సువాసన కలుగజేస్తుంది.

....జగద్గురు శంకరాచార్య శ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి.

శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం,

తెలుగు అనువాదము: శ్రీ భాస్కరానంద నాథ

Our mail ID : info@voiceofjagadguru.com

## అనుగ్రహ భాషణం – 22 - <u>సాత్త్విక-కర్తగా ఉండండి</u>

శాస్త్రాలు ఇలా చెబుతున్నాయి: चित्तस्य शुद्धये कर्म చిత్తస్య శుద్ధయే కర్మ.

చిత్త శుద్ధి (మనస్సు యొక్క స్వచ్ఛత) సాధించడానికి స్వకర్మ (విధులు) చేయాలి, తన పని తాను చేయాలి. కర్మను సాత్త్విక, రాజసిక, మరియు తామసిక అని మూడు రకాలుగా వర్గీకరించారు. కేవలం సాత్త్విక-కర్త, అనగా సాత్త్విక-కర్మ చేసేవాడు, చిత్త శుద్ధి ని పొందడం ఖాయం. ఒక సాత్త్విక-కర్త ఎలా ఉండాలి? కర్మ ఫలం మీద అతడికి ఏ కోరిక ఉండకూడదు మరియు తాను చేస్తున్నానని గర్వించకూడదు. అదే సమయంలో, అతను కర్మను ప్రదర్శించడానికి ధైర్యం మరియు ఉత్సాహం ఉండాలి. ఇక్కడ, ధైర్యం అంటే ఏ అడ్డంకి వచ్చినా నిరాశ చెందకుండా కర్మను పూర్తి చేసే సామర్థ్యం. ఉత్సాహం అనేది ఓ మానసిక స్థితి అంటే ఏ విధముగానైనా పనిని పూర్తి చేయాలనే సంకల్పం. మరో ముఖ్యమైన విషయం ఉంది. కర్మ ఫలితం ఏమైనప్పటికీ, ఒకరికి దాని పట్ల ఇష్టం లేదా అయిష్టత ఉండకూడదు. అంటే, ఆ కర్మను నిర్వర్తించడం తమ కర్తవ్యం అనే భావన ఉండాలి, అలా చేయాలి. భగవంతుడు దానికి ఏ ఫలాన్ని ఇస్తాడో దానిని అంగీకరించాలి. అటువంటి వైఖరితో చేసిన కర్మ ఎటువంటి బంధాన్ని కలిగించదు, కానీ చిత్త శుద్ధి ని కలుగజేస్తుంది మరియు జ్ఞానానికి మార్గం సుగమం చేస్తుంది. అందువల్ల, ప్రతి ఒక్కరూ సాత్త్విక-కర్తగా ఉండటానికి ప్రయత్నించాలి.

मुक्तसङ्गोऽनहंवादी धृत्युत्साहसमन्वितः |

सिद्ध्यसिद्ध्योर्निर्विकारः कर्ता सात्विक उच्यते ||

**జగద్గురు శంకరాచార్య శ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి**
శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం,

తెలుగు అనువాదము: శ్రీ భాస్కరానంద నాథ

Our mail ID : info@voiceofjagadguru.com

## అనుగ్రహ భాషణం – 23 మీ కష్టాలకు దేవుణ్ణి నిందించవద్దు.

మనిషి జీవితంలో దుఃఖం మరియు సుఖం ఒకదాని తరువాత ఒకటి వస్తాయి. కానీ, ఒకరు కష్టాలను ఎదుర్కొన్నప్పుడు, అనేక ఆలోచనలు చేస్తారు. కొందరు ఆశ్చర్యపోవచ్చు, "నేను ఎటువంటి నేరం చేయలేదు. దేవుడు నాపై దుఃఖాన్ని, కష్టాలను ఎందుకు రుద్దుతున్నాడు"? మరికొందరు, "దేవుడు నాపై కోపంగా ఉన్నాడు. అందుకే ఆయన నన్ను ఇలా శిక్షిస్తున్నారు. " ఇంకా మరికొందరు, "దేవుడు అనేవాడు లేడు. వుంటే, అతనికి కరుణ లేదు. ఒకవేళ అతనికి కరుణ వున్నా, అతను దానిని తాను ఎంచుకున్న కొద్దిమంది భక్తులకు మాత్రమే కేటాయించాడు. నా లాంటి వ్యక్తులను ఆయన పరిగణనలోకి తీసుకోలేదు".

మనుషులు కష్టాలను ఎదుర్కొన్నప్పుడు దేవుణ్ణి ఇలా విమర్శించడం, నిందించడం చాలా మంది వ్యక్తుల యొక్క స్వభావం. మనిషి కష్టాలను ఎదుర్కోవడం, అనుభవించడం దేవుని తప్పు వల్ల కాదు. ఒకరి మంచి లేదా చెడు కర్మలకు (పనులకు) అనుగుణంగా భగవంతుడు ఫలితాలను ఇస్తాడు. ఒకరు పాపం చేసి, దానివల్ల బాధపడుతుంటే, దేవుడు బాధ్యత వహించడు దానికి. మన కర్మకు పాపం దేవుడేమి చేస్తాడు. దేవుడు ప్రతి ఒక్కరినీ సమానంగా చూస్తాడు. భగవాన్ వేద వ్యాస బ్రహ్మ సూత్రంలో స్పష్టంగా ఇలా చెప్పినారు (2.1.12.1):

वैषम्यनैर्घृण्ये न सापेक्षत्वात् तथा हि दर्शयति |

అందువల్ల, ఒకరు పాపపు చర్యలను వదలి, మంచి పనులు చేస్తే, అతను కష్టాలను, బాధలను అనుభవించాల్సిన అవసరం ఉండదు. ప్రతి ఒక్కరూ దీనిని అర్థం చేసుకోవాలి. కాబట్టి ప్రతి ఒక్కరూ ఎటువంటి కష్టాల్లోనైనా సరే దేవుడిని నిందించకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ దేవుని దయను పొందండి.

विषमां हि दशां प्राप्य देवं गर्हयते नरः |

आत्मनः कर्मदोषां तु नैव जानात्यपण्डितः ||

**జగద్గురు శంకరాచార్య శ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి**
శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం,

Our mail ID : info@voiceofjagadguru.com

## Anugraha Bhashanam – 24 - వినే వారికే సలహా ఇవ్వండి

ఈ ప్రపంచంలో ప్రజలందరికీ అన్నీ తెలియవు. మన పూర్వీకులు ఈ విషయాన్ని ఇలా చెప్పారు:
न हि सर्वः सर्वं जानाति

ఒకరికి ఏదో కొంత తెలిసి ఉండవచ్చు, మరి ఇంకేదో తెలియకపోవచ్చు. మనకు తెలియనివి, మనం ఇతరుల నుండి నేర్చుకోవాలి మరియు మనకు తెలిసిన వాటిని ఇతరులకు నేర్పించాలి. కానీ కొంతమంది ఇతరుల నుండి నేర్చుకోవటానికి మొగ్గు చూపరు. అలాంటి వారికి సలహా ఇవ్వడానికి మనం ప్రయత్నించకూడదు. వారు మన మంచి మాటలను తిరస్కరించడమే కాకుండా, మనల్ని అసహ్యించుకొని అవమానిస్తారు.

శ్రీమద్ రామాయణంలోని  ఉదాహరణ తీసుకోండి. విభీణుడు రావణుడికి సరైన మార్గాన్ని అనుసరించేలా నీతిని చెప్పాడు. కానీ రావణుడు ఆ సలహాను పట్టించుకోకుండా విభీషణుడిని కించపరిచాడు. అదేవిధంగా, మహాభారతంలో, దుర్యోధనునికి నీతి మార్గాన్ని బోధించడానికి చాలా మంది ప్రయత్నించారు; కానీ అతను వారి ఉపదేశములను పట్టించుకోలేదు.

అలాంటి వారికి అవగాహన కల్పించే ప్రయత్నం చేయకూడదు.  మీరు తెలుపు వస్త్రాన్ని రంగుతో అద్దితే, అది రంగును గ్రహిస్తుంది. కానీ రంగు వస్త్రం ఇతర రంగులను సులభంగా అంగీకరించదు. అందువల్ల, మన మాటలను గౌరవముతో స్వీకరించి అనుసరించే ప్రవృత్తి గల వారికి మాత్రమే సలహా ఇవ్వాలి. ఇతరులకు సలహా ఇవ్వడం మానేయడం మంచిది.

वचस्तत्र प्रयोक्तव्यं यत्रोक्तं लभते फलम् | स्थायी भवति चात्यन्तं रागः शुक्लपटे यथा ||

**జగద్గురు శంకరాచార్య శ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ  భారతీ తీర్థ మహాస్వామి**
శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం,

తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

## అనుగ్రహ భాషణం – 25 మరణాన్ని ఎలా జయించాలి ?

మరణ భయం సహజమే అయినప్పటికీ, అది ఒక్కటే సహాయం చేయదు. పుట్టినవన్నీ చనిపోతాయని మన శాస్త్రాలు చెబుతున్నాయి. శాస్త్రాలు అన్నీ సరళంగా, సులభంగా చెబుతున్నాయి మరణాన్ని ఎలా జయంచవచ్చో ...

मृयो ब भे ष कं मूढ़ भीतं मु च त कं यमः ।

अजातं नैव गुणात कु य नमज म न ॥

(ఓ మూఢుడా! మీరు మరణానికి భయపడుతున్నారని, అది మిమ్మల్ని విడిచిపెడుతుందని మీరు అనుకుంటున్నారా? అయిననూ, అతను పుట్టని వారిని తాకలేడు. కాబట్టి జనన మరణాల నుండి విముక్తి కోసం కృషి చేయండి.)

ఏదో, దేనికోసమో భయపడే వారు సానుభూతి చెందుతూ వుంటారు మరియు వారు ఎందుకోసం భయపడుతున్నారో దానిని అనుభవించడానికి ప్రయత్నం చేయడం లేదు, ప్రపంచంలో ఇలాంటి సందర్భాలు ఎన్నో వున్నాయి. అయితే, యమ ధర్మరాజు విషయంలో ఇది జరగదు. మీరు మరణానికి భయపడుతున్నారని అతను ఎప్పుడూ ఆగడు. మీ జీవితకాలం ముగిసిన తర్వాత, మీరు ఎవరైనా సరే, ఎంతటి గొప్ప వారైనా సరే, మీరు అతన్ని చూసి భయపడుతున్నా, లేకపోయినా, యముడు ఖచ్చితంగా వస్తాడు. మీరు ఈ తనువు చాలించక తప్పదు.

అందువల్ల అందరూ ఆత్మ జ్ఞానం (స్వయం జ్ఞానం) పొందటానికి ప్రయత్నం చేయాలి. చాలామంది అడగవచ్చు ఇక్కడ 'ఆత్మ జ్ఞానం' గురించి ఏమి తెలుసుకోవాలి, ఎందుకు తెలుసుకోవాలి అని. "మీరు ఎవరు" అని వారి గుర్తింపు గురించి అడిగినప్పుడు, జనులు సాధారణంగా ఇలా సమాధానం చెబుతారు, "నేను అలాంటి వాడ్ని, ఇలాంటి వాడ్ని, ఫలానా తల్లిదండ్రులకు పుట్టాను, ఫలానా తేదీన జన్మించాను, నా ఎత్తు ఇంత, బరువు ఇంత, నేను నల్లటి వాడ్ని, తెల్లటి వాడ్ని, నా వయసు ఇంత, ఇన్ని సంవత్సరములు అని". కానీ ఇది మీ గురించిన వివరము కాదు. ఇది మీ శరీరం యొక్క వర్ణన, దాని పుట్టు పూర్వోత్తరాలు మాత్రమే.

శరీరమే ఆత్మ అనే భావన ముందు తొలగించబడాలి, नाहंदेहो नि या य तर गः

(నేను శరీరం కాదు, ఇంద్రియాలు కాదు, మనస్సు-తెలివి కాదు).

Our mail ID : info@voiceofjagadguru.com

సంభవించే అన్ని మార్పులు కూడా ఈ శరీరానికి మాత్రమే. ఆత్మ స్వచ్ఛమైనది మరియు శాశ్వతమైనదని గ్రహించండి. అయితే, ఈ అవగాహన ఎవరికీ అంత తొందరగా రాదు. ప్రజలందరూ వేదాంతాన్ని వినేసి నిద్రపోతున్నారు. జీవితం అంతా విని వదిలేస్తున్నారు. వేదాంతాన్ని వినడానికి మరియు మనసులో ప్రతిష్ఠించుకోవడానికి కావలసిన అర్హత ఏమిటంటే ముందు మనస్సును శుభ్రపరచుకోవాలి. ఇది జరిగే వరకు, బోధన సహాయపడదు. మనసు నిర్మలంగా లేనిదే, ఎంత విన్నా, ఎన్ని ప్రవచనాలు విన్నా ఉపయోగం వుండదు. వినడం వరకే సరిపోదు, ఆచరణ వుండాలి, సాధన వుండాలి.

శ్రీ ఆది శంకరాచార్యులు చెప్పారు

कामं क्रोधंलोभंमोहं य वाz मानंभावय कोzहम्

కామము, క్రోధము, మోహము మరియు దురాశను వదలి మీ నిజ స్వభావం, స్వరూపం గురించి ఆలోచించండి. ఈ మలినాలను తొలగించకపోతే, వేదాంతం పట్ల మీకు ఆసక్తి కలగదు. వేదాంతాన్ని అభ్యసించడానికి అర్హత పొందాలంటే ముందు మనస్సును శుద్ధి చేయాలి. ఆపై గురువును ఆశ్రయించడం, అధ్యయనం చేయడం, అర్థం చేసుకోవడం, ఆచరించడం. ఇది ఒక్కటే పుట్టుకను అంతం చేస్తుంది, పునర్జన్మ లేకుండా జన్మ రాహిత్యాన్ని ఇస్తుంది, యమధర్మరాజు ఇక మీ దగ్గరకు రాడు. ఇవన్నీ జరగడానికి ఈశ్వర దయ అవసరం. కాబట్టి మీ ప్రయత్నం మీరు చేయండి భగవంతుని పట్ల భక్తి, ధర్మాచరణ మరియు దానికి అనుగుణంగా వ్యవహరిస్తూ అడుగులు వేయండి.

**.....జగద్గురు శంకరాచార్య శ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామీజీ.**

శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం,

Our Website link : https://voiceofjagadguru.com/voj/

Telegram Channel : https://t.me/voiceofjagadguru

Instagram Channel :

https://www.instagram.com/stories/voice_of_jagadguru_voj/3601249542534134684?igsh=MW90YW13N2c5b2hqaA==

WhatsApp Community Channel: https://chat.whatsapp.com/Ly4wlaTu8Kc3sjjEYU8KGu

YouTube Channel : https://youtube.com/@jagad-guru-channel?si=brkLFqiz8sZJ6UIl

Our mail ID : info@voiceofjagadguru.com

Facebook link : [https://www.facebook.com/share/1Du5xkve4e/](https://www.facebook.com/share/1Du5xkve4e/)


| Editorial Board | | |
|---|---|---|
| Sri P A Murali | Hon' Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It's Properties, Sringeri |
| Sri S N Krishnamurthy | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B. Vijaya Anand<br>—---------------------------------------<br>B Srimathi Veeramani | Web Director<br>—-----------------<br>Web Asst.Director & Chief Editor | Coimbatore<br>—-------------------------------------------------------------------------------<br>Tirunelveli |
| K M Kasiviswanathan | Hon' Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |



Our mail ID : info@voiceofjagadguru.com